# హుస్నాబాద్ ను ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కేబినెట్ మంత్రులతో అభివృద్ధి చేస్తా మంత్రి పొన్నం

**-హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం మంత్రులు దామోదర, తుమ్మల, కోమటిరెడ్డి**







హుస్నాబాద్ (వుదయం) జూన్: 27 హుస్నాబాద్ లో 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం,150 పడకల ఆసుపత్రి తో పాటుగా హుస్నాబాద్ కొత్తపల్లి నాలుగు వరుసల రహదారి కి శంకుస్థాపన హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ మంజూరు చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్న మంత్రులు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు పలు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతూ హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు, హుస్నాబాద్ నియోజకవర్గ చిరకాల స్వప్నం అయిన 50 సీట్లు తో కూడిన మెడికల్ పీజీ సెంటర్ ను మంత్రి దామోదర రాజనర్సింహ మంజూరు చేశారు, హుస్నాబాద్ కి పీజీ మెడికల్ సెంటర్ మంజూరు పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేస్తూ పీజీ మెడికల్ సెంటర్ వల్ల హుస్నాబాద్ హాస్పిటల్ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమానికి ముందు హుస్నాబాద్ నియోజకవర్గం బస్వాపూర్ గ్రామానికి చేరుకున్న మంత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు ఘన స్వాగతం పలికారు, బస్వాపూర్ నుండి హుస్నాబాద్ వరకు 15 కిలోమీటర్ల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, ఆద్యంతం జరిగిన ర్యాలీ మంత్రుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది, హుస్నాబాద్ వీధుల గుండా సాగిన ర్యాలీ హాస్పిటల్ వరకు జరిగింది, హుస్నాబాద్ లో 82.00 కోట్ల రూపాయలతో 150 పడకల ప్రభుత్వం వైద్యశాల కు మంత్రులు శంకుస్థాపన చేశారు, అనంతరం 11.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు, హాస్పిటల్ లో నూతనంగా నిర్మించిన ఆపరేషన్ థియేటర్ , ఐసీయూ, ఎన్ బిఎస్ యూ, ఓపీ బ్లాక్, పోస్ట్ నెటల్ వార్డు, ఫార్మసీ , ల్యాబ్ ,ప్రసూతి విభాగాలకు ప్రారంభించారు,77.20 కోట్ల రూపాయలతో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారి ని నాలుగు వరుసల రహదారి గా అభివృద్ధి పరుచుటకు (ప్యాకేజీ -2) కు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ లు శంకుస్థాపన చేశారు, అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిరకాలంగా ఎదురు చూస్తున్న హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కేబినెట్ మంత్రుల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేసుకుంటున్నామని శాతవాహన యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజి తరగతులు హుస్నాబాద్ లో ఈ సంవత్సరం నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు, 82.00 కోట్ల రూపాయలతో 150 పడకల ఆరోగ్య కేంద్రానికి,77.20 కోట్ల రూపాయలతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుండి నాలుగు వరుసల రహదారి కి ఫేజ్ 2 కు శంకుస్థాపన చేసుకున్నామన్నారు, నూతనంగా 11.50 కోట్ల రూపాయలు తో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు, గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు, తనని గెలిపించిన హుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతున్నాని హుస్నాబాద్ ను అభివృద్ధి లో అన్ని రంగాల్లో ముందుంచుతానన్నారు, హుస్నాబాద్ కి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలని కోరారు,హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజినీరింగ్ కాలేజీ ,టూరిజ్ ప్రాజెక్ట్ లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ తెలిపారు, మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ ను ప్రకటించారు,తెలంగాణ గొంతు తెలంగాణ హక్కును పార్లమెంట్ లో యావత్ దేశానికి వినిపించిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు.గత 16 నెలల్లో హుస్నాబాద్ అభివృద్ధి ను చూస్తే పొన్నం ప్రభాకర్ ఏ ఒక్క శాఖ ను వదలరు.. నా హుస్నాబాద్ అని అభివృద్ధి నీ ఇక్కడికి తీసుకొస్తారనీ తెలిపారు,నా ప్రజల ఆరోగ్యం నా బాధ్యత నా ప్రభుత్వం బాధ్యత అని ఇక్కడికి పొన్నం ప్రభాకర్ హాస్పిటల్ తెచ్చారన్నారు, సమాజంలో మార్పు రావాలంటే విద్యా, వైద్యం,నైపుణ్యం ఉండాలన్నారు, ప్రజా పాలన ప్రభుత్వం లో 16 నర్సింగ్ కాలేజీలు మంజూరు చేశామని అంతర్జాతీయ స్థాయిలో మన ఆడ బిడ్డలు నర్స్ లు ,డాక్టర్ లు ఉండాలని కోరుకున్నారు,ఒకప్పుడు హుస్నాబాద్ నక్సల్ ప్రాంతం ,కమ్యూనిస్ట్ ప్రాంతం కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రాంతంగా మారిందని తెలిపారు,గత 50 సంవత్సరాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్ల సంఖ్య పెరగలేదు... కానీ ఇప్పుడు అదనంగా మాత శిశు హాస్పిటల్ లో కలిసి 250 పడకలు వచ్చాయనీ హుస్నాబాద్ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని తెలిపారు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం నుండి ఆర్థిక విధ్వంసం ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నామని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నామని తెలంగాణ అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకుపోతున్నామని పేర్కొన్నారు, ఇప్పటి వరకు ప్రభుత్వం వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని 40 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలో వేసిందని పేర్కొన్నారు, నెల రోజుల్లో సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి చేత ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు,ఆయిల్ ఫామ్ పంట వల్ల రైతులు ఆర్థికంగా స్థిరత్వం ఉంటుందని తెలిపారు,తెలంగాణ భూములు ఎడారి భూములు కాదని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి గా అభివర్ణించారు.హార్టికల్చర్ పంటలు పండించాలని ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని పేర్కొన్నారు, హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.77 కోట్ల తో హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు ఫేజ్ 2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామన్నారు, సుందరగిరి నుండి కొత్తపల్లి వరకు 80 కోట్లతో నాలుగు వరుసల రహదారి కి వారం రోజుల్లో మంజూరు అవుతుందని ,దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేసి త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము తమంత అండగా ఉంటామని హామీ ఇచ్చారు, సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ హేమావతి ,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్, కంది తిరుపతి రెడ్డి, బంక చందు, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య,వివిధ విభాగాల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కూసుమంచి మండలానికి సంబందించిన సిఎమ్ ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ.



పాలేరు జూన్ 27 (వుదయం ప్రతినిధి): నేడు 28వ తేదీ శనివారం ఉదయం 11.00 గం'' లకు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కూసుమంచి మండలనికి సంబందించిన సియమ్ ఆర్ ఎఫ్ చెక్కల పంపిణి కార్యక్రమం జరుగుతుంది కావునా కూసుమంచి మండలంలోని లబ్ధిదారులు మరియు సి డి సి చైర్మన్ %ం% మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు అభిమానులు కార్యకర్తలుఅదేవిదంగా లబ్దిదారులు సమయానుకూలంగా ఈకార్యక్రమంలో పాల్గొనగలరని మనవి. అదేవిదంగా లబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రాగలరని తుంబూరు దయాకర్ రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తెలియజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలి

**-ఎన్నికల మండల ఇంచార్జి రంగు కుమార్**



పెద్దవంగర, జూన్ 27 (వుదయం ప్రతినిధి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఎన్నికల మండల ఇంచార్జి మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ అన్నారు. మండలంలోని ఉప్పెరగూడెం, అవుతాపురం, గంట్లకుంట, కాన్వాయిగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఆరు గ్యారంటీ పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. రాజీవ్ యువ వికాసం పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం యువతకు మరోసారి మోసం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఫాక్స్ చైర్మన్ పాలకుర్తి యాదగిరి రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, డైరీ చైర్మన్ రసాల సమ్మయ్య, మాజీ సర్పంచులు దుంపల సమ్మయ్య, వేముల రఘు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కృష్ణమూర్తి,ధరావత్ రాజేందర్, ధరావత్ దేవేందర్, గుగులోత్ పటేల్ నాయక్, జాటోత్ పుల్ సింగ్, మాజీ ఎంపీటీసీ జాటోత్ వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ అనపురం రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బానోత్ శ్రీను, జాటోత్ శ్రీను, భూక్యా శ్రీను, ఆంగోత్ రవి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ షర్ఫుద్దీన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ధరావత్ రమేష్, యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్ యాదవ్, అనుదీప్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదు

- ♦ సాంస్కృతిక ఉత్సవాల్లో వికలాంగులను భాగస్వామ్యం చేస్తాం
- ♦ టీఎస్ఎస్ చైర్మన్ గుమ్మడి వెన్నెల
- ♦ వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం చేస్తాం
- ♦ యుద్ధం వద్దు శాంతి కావాలి
- ♦ ఎన్.పీ.ఆర్.డీ. జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్
- ♦ ఘనంగా వికలాంగుల సాంస్కృతిక ఉత్సవాలు





హైదరాబాద్,జూన్ 28(వుదయం పతినిధి): వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ, హెలెన్ కెల్లర్ విద్యా సంస్థలు సంయుక్తంగా హెలెన్ కెల్లర్ 145 వ జయంతి సందర్భంగా సాంస్కృతిక ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగాయి. చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 30 మంది విద్యార్థులకు రామిజా బీ మెమోరియల్ అవార్డ్స్ ప్రదానం చేయడం జరిగింది.హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల విద్యార్థులు మరియు వికలాంగులు చేసిన సాంస్కృతిక ఉత్సవాలు ఆకట్టుకున్నవి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ వికలాంగులు ఒంటరి వాళ్ళు కాదని అన్నారు. వికలాంగులలో ప్రతిభ, శక్తి సామర్థ్యాలు ఉన్నాయని తెలిపారు. సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.విద్యా ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం వస్తుందని అన్నారు. సకలాంగుల కంటే వికలాంగులలో పట్టుదల ఎక్కువగా ఉంటుందని అన్నారు.అంగవైకల్యం ఉందని బాధపడకుండా ముందుకు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమనికి కృషి చేస్తుందని అన్నారు. సాంస్కృతిక శాఖ ద్వారా వికలాంగులకు అవసరం అయిన సహాయం చేస్తామని అన్నారు.ఎన్.పీ.ఆర్.డీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూలి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వికలాంగుల హక్కులను కలరస్తుందని అన్నారు. ప్రపంచంలో జరుగుతున్న యుద్దల వలన ప్రజలకు ఒరిగిందేమి లేదని అన్నారు. యుద్ధల వలన వికలాంగులు పెరిగిపోతున్నారని అన్నారు.చూపు లేకపోయినా ప్రపంచ దేశాలను తిరిగినరాని అన్నారు.సమానత్వం సాధించడమే వికలాంగుల ముందున్న కర్తవ్యం అని అన్నారు. దేశంలో అసమానతలు పెరిగిపోతున్నాయని అన్నారు. హైదరాబాద్ మెట్రో పాలిటన్ కోర్ట్ రిటైర్డ్ న్యాయమూర్తి భాషా నావాజ్ ఖాన్ మాట్లాడుతూ వికలాంగులను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. వికలాంగుల కోసం హెలెన్ కెల్లర్ విద్యా సంస్థలు చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని అన్నారు. వికలాంగులు చదువుకోవాలని అన్నారు.వికలాంగుల పట్ల సమాజంలో కొనసాగుతున్న వివక్షతను అరికట్టాలని అన్నారు. ఎన్.పీ.ఆర్.డీ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల చైర్మన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు చదువుకోవడానికి అవసరం అయిన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వం సైగల భాషను అభివృద్ధి చేయాలని అన్నారు. మూగ, చెవిటి, అంధులు చదువుకోవడానికి విద్యా సంస్థలు లేకపోవడం వలన ఉన్నత చదువులు చదవలేక పోతున్నారని అన్నారు.

## జగన్నాథ రథయాత్రలో సురభి నవీన్ కుమార్



మెట్ పల్లి జూన్ 27 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నీతి ఆయోగ్ డెల్టా ర్యాంకింగ్ విడుదల

***జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు బ్లాక్ దేశవ్యాప్తంగా 5వ స్థానం***

***-జోన్-3లో 2వ స్థానం సాధించిందిగా ఘనత***



హైదరాబాద్, నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ ( ABP) 2024- 25 (జనవరి మార్చి 2025) Q 4 డెల్టా ర్యాంకింగ్ లో గట్టు బ్లాక్ దేశవ్యాప్తంగా 500 బ్లాక్‌లలో 5వ స్థానం, జోన్ 3లో 2వ స్థానం (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు కలిపిన జోన్) సాధించిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలియజేశారు. ఈ ప్రగతికి గుర్తింపుగా, త్వరలో నీతి ఆయోగ్ తరపున గట్టు బ్లాక్‌కు ఒక కోటి రూపాయల పురస్కారం అందజేయ బడుతుందని తెలిపారు. ఈ ర్యాంకింగ్ నీతి ఆయోగ్ నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 500 ఆస్పిరేషనల్ బ్లాక్‌లు పాల్గొన్న సందర్భంలో ప్రకటించబడింది. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ ప్రధాన కార్యాలయంలో ప్రారంభమైన 'వాల్ ఆఫ్ ఫేమ్' లో టాప్ ర్యాంక్ సాధించిన బ్లాక్‌ల విజయ గాథలు ప్రదర్శించబడతాయి. ఇది ఆస్పిరేషనల్ బ్లాక్స్ మరియు డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్‌లు దేశాన్ని వికసిత భారత్ 2047 లక్ష్యం వైపు నడిపించేందుకు ఎలా పని చేస్తున్నాయో చూపిస్తుంది. ఈ ర్యాంకింగ్‌ను 5 ప్రధాన అంశాలకుగాను ఉన్న 39 కీలక పనితీరు సూచికలు ( KPIs ) ఆధారంగా నిర్ణయించబడింది: 1. ఆరోగ్యం మరియు పోషణ, 2 విద్య, 3. వ్యవసాయం మరియు అనుబంధ సేవలు, 4. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, 5.సామాజిక అభివృద్ధి2024 అక్టోబర్ డిసెంబరు త్రైమాసికం నుండి 2025 జనవరి మార్చి త్రైమాసికం మధ్యలో ఘట్టు బ్లాక్ యొక్క కంపోజిట్ స్కోర్ 61.24 నుండి 69.43కు పెరిగి, 8.19% అభివృద్ధిని నమోదు చేసింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, IAS గట్టు మండలం అధికారులు, విభాగాధిపతులు, ఫ్రంట్ లైన్ వర్కర్లను అభినందిస్తూ "ఇది అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధ్యమైందని, 100% KPI లక్ష్య సాధనకు అందరూ అంకితభావంతో పని చేస్తున్నారని," కొనియాడారు.

# పాకిస్థాన్ ఐఎస్ఐ సహకారంతో భారీ ఉగ్రకుట్రను జరిగిన ప్లాన్

## పంజాబ్ పోలీసులు భగ్నం చేసిన పంజాబ్ పోలీసులు

చండీగఢ్ జూన్ 27 : పాకిస్థాన్ ఐఎస్ఐ సహకారంతో భారీ ఉగ్రకుట్రను జరిగిన ప్లాన్‌ను పంజాబ్ పోలీసులు శుక్రవారంనాడు భగ్నం చేశారు. టెర్రర్ మాడ్యూల్ ఆటకట్టించారు. ఉగ్ర కుట్రకు పన్నాగం పన్నిన ఒక మైనర్‌తో సహా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వీరిని బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ కు చెందిన వారిగా గుర్తించారు. భారీ ఉగ్రకుట్రను భగ్నం చేయడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడగలిగామని డీజీపీ గౌరవ్ యాదవ్ తెలిపారు. అమృత్‌సర్‌లో లక్షిత హత్యలు, పోలీసు స్టేషన్లపై దాడులకు ఈ టెర్రర్ మాడ్యూల్ ప్లాన్ చేసినట్టు చెప్పారు.'ఇంటెలిజెన్స్ సమాచారంతో రాష్ట్ర ప్రత్యేక ఆపరేషన్ సెల్ ఈ ఆపరేషన్ నిర్వహించింది. పాక్ ఐఎస్ఐ సహకారం కలిగిన బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ టెర్రర్ మాడ్యూల్‌ను విజయవంతంగా పట్టుకున్నాం. యూకేకు చెందిన నిషాన్ సింగ్, పాకిస్థాన్‌కు చెందిన టెర్రరిస్ట్ హర్విందర్ రిండాలు దీనిని ఆపరేట్ చేస్తున్నారు. బీకేఐతో అసోసియేషన్ కలిగిన ఒక జువనైల్, మరో ఇద్దరిని అరెస్టు చేశాం' అని డీజీపీ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఒక పిస్తోలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని డీజీపీ చెప్పారు. పట్టుబడిన ఇద్దరిని అమృత్‌సల్ రూరల్‌కు చెందిన సెహజ్‌పాల్ సింగ్, విక్రమ్‌జిత్ సింగ్‌గా గుర్తించామని, మరో జువెనైల్ కూడా ఉన్నాడని తెలిపారు.

భారతీయ న్యాయ సంహిత, పేలుడు పదార్థాల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మొహాలి పోలీస్ స్టేషన్‌ను ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు. రాష్ట్రంలో టెర్రర్ నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేసి, సంస్థాగత నేరాలను నిర్మూలించడం ద్వారా శాంతి, సామరస్య స్థాపనకు పంజాబ్ పోలీసులు కృతనిశ్చయంతో ఉన్నారని వివరించారు.దీనికి ముందు ఏప్రిల్‌లో పంజాబ్ పోలీసులు ఐఎస్ఐ సహకారం ఉన్న ఖలిస్థాన్ టెర్రర్ మాడ్యూల్‌కు చెందిన 13 మందిని అరెస్టు చేశారు. రెండు రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్‌లు, రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఐఈడీలు, ఆర్‌డీఎక్స్, ఇతర మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# ప్రభుత్వ హైస్కూల్ సందర్శన.

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి జూన్ 27 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలో గల ప్రభుత్వ హైస్కూల్ ను శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాల శిథిలావస్థలో ఉందని రానున్న వర్షాకాలంలో తీవ్ర వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే గత కొద్దిరోజుల క్రితం కరీంనగర్ లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వివరించగా మంత్రి వెంటనే స్పందించి కలెక్టర్ కి తెలియజేస్తూ మెట్పల్లి పాఠశాలలో ఉన్న విద్యార్థులను వేరే ఏదైనా భవనంలోకి మార్చాలని కలెక్టర్ ని ఆదేశించారు ఈ స్కూల్ నూతన భవన నిర్మాణానికి కోటి రూపాయలు ఇవ్వాలని ఎమ్మెల్యే గురువారం భారత రాష్ట్ర సమితి పార్టీ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు కి విన్నవించగా వెంటనే ఎంపీ 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు శుక్రవారం ఎమ్మెల్యే పాఠశాలలను సందర్శించి వెంటనే ఆ యొక్క భవనాన్ని కూల్చి వేయాలని త్వరలో నూతన భవన నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నామని స్కూల్ యాజమాన్యానికి వివరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు ఆర్డీవో శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ మోహన్ అధికారులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి జూన్ 27 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మెట్పల్లి పట్టణ మండలానికి సంబంధించిన 43 మందికి మంజూరైన 10 లక్షల 45 వేల రూపాయల విలువగల చెక్కులను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మెట్పల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు మారు సాయిరెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# నారద పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞ కరపత్ర ఆవిష్కరణ.



కోరుట్ల జూన్ 27 (వుదయం ప్రతినిధి) సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో జూలై 4 శుక్రవారం నుండి జూలై 10 గురువారం వరకు జరిగే శ్రీ శారద మహాపురాణ ప్రవచన కరపత్రాన్ని వాసవి కళ్యాణ భవనంలో శుక్రవారం ఆవిష్కరించారు శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మచే కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో జరిగే అష్టాదశ మహా పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా మూడవ కార్యక్రమం ఈ పురాణ ప్రవచనం ఏర్పాటు చేశారు కోరుట్ల తో పాటు పరిసర ప్రాంతాల ఆధ్యాత్మిక బంధువులు ఈ ప్రవచనంలో పాల్గొని తరించాలని సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల జగన్ బట్టు హరికృష్ణ చైర్మన్ వడిగేల శ్రీనివాస్ కన్వీనర్ వోటూరి రాజేంద్రప్రసాద్ లు కోరారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఓటారి చిన్న రాజన్న మంచాల రాజలింగం చలిగంటి వినోద్ కుమార్ శక్కరి వెంకటేశ్వర్ పిన్నంశెట్టి బానుమూర్తి చౌడారపు శ్రీనివాస్ బోగ శ్రీధర్ ఎనుగందుల శ్రీనివాస్ శ్రీపాద నరసింహా చారి బచ్చు శ్రీనివాస్ గంప శివకుమార్ రుద్ర సుధాకర్ ఎలగందుల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మెట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ గా మధుసూదన్ నియామకం.



మెట్ పల్లి జూన్ 27 (వుదయం విలేఖరి) గత సంవత్సర కాలంగా ఖాళీగా ఉన్న మెట్ పల్లి విద్యుత్ డివిజన్ లో డివిజనల్ ఇంజనీర్ గా జి మధుసూదన్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈ మేరకు ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు నూతన డీఈ మదుసూదన్ ను అభినందిస్తూ ఇంజనీర్లు అకౌంట్స్ అధికారులు పలు కార్మిక సంఘాలు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మధుసూదన్ డీఈ మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి వినియోగదారులు రైతులకు పారదర్శక సేవలు అందించడానికి అందరు ఉద్యోగుల సహకారం కోరారు ఈకార్యక్రమంలో ఇంచార్జి డీఈ గంగారాం ఏడీఈ లు మనోహర్ రఘుపతి ఏఈలు సబ్ ఇంజనీర్లు కార్మిక సంఘాల నాయకులు రాజవీరు లక్ష్మణ్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్



కోరుట్ల జూన్ 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ నూతన కమిషనర్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన జి రవీందర్ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా వచ్చి తమ సమస్యలను చెప్పుకోవాలని ఎలాంటి సమస్య అయినా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు

# పోలీస్ పనితీరు మరింత ప్రభావవంతంగా ఉండాలి

-నెలవారి సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు




గద్వాల జూన్ 27 (వుదయం ప్రతినిధి) పోలీస్ విధులలో పోలీస్ పనితీరు ప్రభావవంతం గా ఉండాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ మందిరం నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్ష లో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదుల పై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడి షిటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధులను విజిబుల్ పోలిసింగ్ తో పాటు ప్రభావవంతంగా ఉండాలని అన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును గ్రామ పోలీసు అధికారిలు పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో పోలీస్ అధికారి నెంబర్ తప్పకూడా డిస్ప్లే చెయ్యాలని ఆదేశించారు. సింపుల్ హర్ట్ కేసులలో అందరిని బైండోవర్ చెయ్యాలని, నమోదు అయిన కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. పోలీస్ పనితీరు ను సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన ఫంక్షన్ వర్టికల్ లలో ఎవ్వరికి కేటాయించినా విధులను వారు అప్డేట్ చేస్తూ మెరుగుపరచుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలలో హెల్డ్ చేసిన అమౌంట్ ను కోర్టు ఆదేశాలతో తిరిగి బాధితులకు అందేలా చూడాలని అన్నారు. పోలీస్ విధులలో ఎస్ ఓ పి. ని అనుసరించి ముందుకెళ్లాలని, ప్రతిది కూడా ప్రొసీజర్ ఫాలో అవుతూ ఉండాలని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. కేసులు పెండింగ్ లేకుండా దర్యాప్తు చేయాలి, వేగంగా పోలీసు సేవలు అందించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, అక్రమ రవాణా నివారణకు నిత్యం తనిఖీలు చేయాలి అని ఆదేశించారు. విధులను బాధ్యతతో నిర్వహించాలని, బాధ్యతా రహితంగా ఉండే అధికారులు, సిబ్బంది పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటానన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో డి .ఎస్పీ మొగిలయ్య, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి. ఎస్పీ సత్తయ్య, ఎస్బి సి ఐ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల్, శాంతి నగర్ సీఐ లు శ్రీనివాస్, టాటా బాబు, సైబర్ సెల్ సి ఐ రాజు, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ ఆర్బి విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోరింటాకు సంబరాలతో ఆశాడానికి స్వాగతం.

మానస విద్యా సంస్థలో సంబరం




జగిత్యాల జూన్ 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రం లోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో నేడు ఆశాఢ మాస ప్రారంభాన్ని పురస్కరించుకుని గోరింటాకు సంబరాలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి ఆచారాలకు అద్దం పడేలా పిల్లల సంబరాలతో పాఠశాల ఆవరణ మెరిసిపోయింది చేతులకు గోరింటాకు వేయించుకుంటూ సంప్రదాయ వేషధారణలో చిన్నారులు పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించారు పల్లె పాటలు ఆట పాటలతో విద్యార్థులు ఆనందంలో మునిగిపోయారు పాఠశాల ప్రాంగణం సంప్రదాయ శోభతో కళకళలాడింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రజిత రావు మాట్లాడుతూ పండుగలు పిల్లల్లో సామూహికతను సంస్కృతిపట్ల ప్రేమను పెంచుతాయి పుస్తకాలే కాదు జీవితాన్ని నేర్పే అనుభవాలూ కూడా కావాలని అలాంటి అనుభవాలకు ఇలాంటి సంబరాలు దోహదపడతాయన్నారు పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు హరిచరణ్ రావు మౌనిక రావు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు

# రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ ఈనెల 30 వరకు

జగిత్యాల జూన్ 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో మొత్తం 3 లక్షల 18 వేల 731 రేషన్ కార్డులు కలవు తేదీ 27 6 2025 వరకు 2 లక్షల 90 వేల 517 రేషన్ కార్డుదారులు చౌక ధరల దుకాణం ద్వారా సన్న బియ్యం లబ్ది పొందినారు దీనికిగాను జిల్లాలో 91 శాతం సన్న బియ్యం పంపిణీ పూర్తి అయినది ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ ఇట్టి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ఈనెల 30వ తేదీ వరకు మాత్రమే గడువు కలదు తదుపరి పంపిణీ ప్రక్రియ కొనసాగదు కావున ఇంకను రేషన్ బియ్యం తీసుకొని కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందకుండా త్వరితగతిన చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం తీసుకోగలరని తెలియజేస్తున్నామన్నారు రేషన్ కార్డుదారులు సన్న బియ్యం అక్రమంగా అమ్మిన కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును వారి రేషన్ కార్డును తొలగించడం జరుగునని తెలియచేయడమైనది

# పదవులు అలంకార ప్రాయం మాత్రమే

-అహంకారం కాకూడదు.
-మన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఏర్పాటు.
-మన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఉరుమడ్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా కతిరాజ్ శంకర్ ఏకగ్రీవం



కోరుట్ల జూన్ 27 (వుదయం ప్రతినిధి) మన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం 2025 సంవత్సరానికి గాను శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నూతన కమిటీ నేతృత్వంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు మన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఉరుమడ్ల శ్రీనివాస్ రెండవసారి ఎన్నిక వగా ప్రధాన కార్యదర్శిగా కతిరాజ్ శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులు గా సైదు గంగాధర్ గిన్నెల శ్రీకాంత్ కోశాధికారిగా కట్టేకోల సురేష్ సహాయ కార్యదర్శిగా వనతడుపుల సంజీవ్ దాడుల కమిటీ కన్వీనర్ గా గుడిసె కోటేష్ న్యాయ సలహాదారులుగా బద్రి సృజన్ కుమార్ గౌరవ సలహాదారులుగా కటుకం గణేష్ లింగ ఉదయ్ కుమార్ తీగల శోభన్ రావు గంగుల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా చిట్యాల గంగాధర్ బచ్చు వంశీకృష్ణ వెంకట్ రెడ్డి భార్గవ్ మంచి కట్ల విజయ్ చింతోజి రాధాకృష్ణ జాగిలం కరుణాకర్ మచ్చ రాఘవేంద్ర కోడూరి ప్రేమ్ మిట్టపల్లి బుచ్చిరెడ్డి బెజ్జారపు ఉమేందర్ దయ మదన్ తుమ్మల శేఖర్ నవదుర్గ శ్రీధర్ కొయ్యాల్కార్ ప్రవీణ్ జంగిలి నర్సయ్య లకు మన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కతిరాజ్ శంకర్ ఎన్నుకున్న మన ప్రెస్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు

# పోస్ట్ పేమెంట్ బ్యాంక్ పాలసీకి గొప్ప స్పందన.



పరకాల జూన్ 27 (వుదయం ప్రతీనిది): పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ తీసుకువచ్చిన తక్కువ ధరకే అధిక ప్రయోజనాల గల యాక్సిడెంట్ భీమా పాలసీకి ప్రజల నుండి కార్మికుల నుండి అద్భుతమైన స్పందన లభిస్తున్నదని ఇండియన్ పోస్ట్పేమెంట్ బ్యాంక్ బిజినెస్ కరస్పండెంట్ కమల్ అన్నారు. శుక్రవారంరోజున బిర్లా సిమెంటు ఉద్యోగులు,కార్మిక సంఘ సభ్యులు కలిసి 649/849 రూపాయల ప్రీమియాలకు 10,15 లక్షల భీమా కవరేజ్ తో ఉన్న పాలసీని తీసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది చాలా మంచి అవకాశమని ఇతర కార్మిక సంఘాలతో పాటు అందరూ పాలసీ తీసుకోవాలని,మనం పని చేస్తున్నంతవరకూ భద్రత సరమవుతుందని,పాలసీ వివరాలకు 8885111943 నెంబర్ కు లేదా సమీప ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ చుంచు కమలాకర్ ని సంప్రదించాలని కోరారు.

# చట్ట ప్రకారం జీవోటి ఫలితాలలో పూర్తి బాధ్యత కంపెనీలదే

-జిల్లా కలెక్టర్ బియం.సంతోష్ కి వినతిపత్రం అందజేసిన
-ఎన్ ఎచ్ పి ఎస్. జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



గద్వాల జూన్ 27 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లాలో సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులకు ఫెయిల్ అయిన వాటికి పూర్తి నష్టపరిహారం చెల్లించాల్సిందేనని అలాగే చట్ట ప్రకారం జీవోటి ఫలితాలలో కంపెనీలే పూర్తి బాధ్యత వహించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బియం.సంతోష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తిని సాగు చేస్తున్న రైతులపై అనేక రకాలుగా కంపెనీలు, సీడ్ ఆర్గనైజర్లు పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని, ఫెయిల్ అయిన వాటికి నష్టపరిహారం చెల్లించి, చట్ట ప్రకారం జీవోటి ఫలితాల పూర్తి బాధ్యత కంపెనీలే భరించాలని డిమాండ్ చేశారు. విత్తనపత్తి గత సంవత్సరం పంటకు ఇప్పటిదాకా రైతులకు పేమెంట్ చెల్లించకుండా రైతులను నిండా ముంచుతున్నారని, దశాబ్దాలుగా విత్తనపత్తిని సాగు చేస్తున్న రైతులపై నానాటికీ మధ్య దళారుల దోపిడీ పెరుగుతోందని, ఈ దోపిడీని వలన రైతు అనేక రకాలుగా నష్టానికి గురై మోసపోతున్నారని తెలిపారు. రైతులకు, కూలీలకు ఉపాధి కల్పిస్తున్నామని భ్రమలో ఆర్గనైజర్లు అపోహలు సృష్టిస్తున్నారే తప్పా వాస్తవానికి ఆర్గనైజర్లు మాత్రం కోట్లకు పడగలెత్తారని, రైతులకు జీవోటి ఫలితాలలో ఫెయిల్ కాకున్నా అయినట్లు నిర్ధారించి, రైతులకు అప్పులను చూపుతూ దౌర్జన్యంగా వారి భూములను ఆక్రమించు కుంటున్నారని అన్నారు. ఫెయిల్ అయిన జాబితాలో వ్యవసాయ శాఖ కు కేవలం ఒక వారంలోపే కంపెనీలు మరియు ఆర్గనైజర్లు కుమ్మక్కై మరి కొంతమంది రైతుల పేర్లను చేర్చడం ఏమిటని ఆరోపించారు. గత సంవత్సరాల నుండి ఇప్పటివరకు పంట ఇచ్చి ఆరు నెలలు కావస్తున్నా, ఇప్పటిదాకా పేమెంట్ చేయకుండా నీరుగారుస్తున్నారని తెలిపారు. కొత్త విత్తన చట్టంలో రైతుకు భద్రత కల్పించాలని, పెట్టుబడి సాయంగా లక్ష రూపాయలు వడ్డీ లేని డబ్బులను రైతుకు అందజేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నుండి విత్తనపత్తి కంపెనీలు వేరే ప్రాంతానికి తరలిపోతాయని రైతులకు ఆర్గనైజర్ అపోహాలు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఈ విషయంపై రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాంతంలో మాత్రమే విత్తన పత్తి నాణ్యతతో వస్తుందని అన్నారు. విత్తన పత్తి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఆయా కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రైతులకు న్యాయం చేయకపోతే త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా రైతులందరితో కలిసి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గద్వాల నుండి హైదరాబాద్ కు పాదయాత్ర చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, జమ్మన్న,గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, గట్టు మల్దకల్ మండల అధ్యక్షులు బలరాం నాయుడు,విష్ణు,నాయకులు మునెప్ప, దయాకర్, గోపాల్, అమరేష్, దొడ్డన్న, సురేష్, గోపాల్, ఆశన్న, భంగి పరుష, కృష్ణ, సామియేల్, తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంఘాల నాయకులపై దాడిని ఖండించిన

-విద్యార్థి సంఘం నాయకులు




గద్వాల జూన్ 27 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు శుక్రవారం మాట్లాడుతూ అక్రమంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే, శ్రీ కృష్ణవేణి పాఠశాల యజమాని ప్రోత్బలంతో శుక్రవారం యువజన సంఘాల నాయకులు పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు దానయ్య, జిల్లా కార్యదర్శి హరీష్ పైన దాడి శ్రీ చైతన్య హై స్కూల్ ఆవరణలో జరిగిందని ఆరోపించారు. ఈ దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని విద్యార్థి జేఏసీ నాయకులు కోరారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ దాడిని చేపించిన, దాడికి ప్రోత్సహించిన శ్రీ కృష్ణవేణి పాఠశాలపై యాజమాన్యం గుర్తింపును వెంటనే రద్దు చేయాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. మాపై దాడి జరిగినప్పుడు శ్రీ చైతన్య హై స్కూల్ ఆఫీస్ లో మండల విద్యాధికారి, శ్రీ కృష్ణవేణి హైస్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి ఉండి దాడికి ప్రోత్సహించారని యువజన సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల్ జిల్లా విద్యార్థి జేఏసీ నాయకులు బి ఆర్ ఎస్ వి మాల మల్లికార్జున్, బి ఆర్ ఎస్ వి కురువ పల్లయ్య, పి డి ఎస్ యు హలీం పాషా, యు ఎస్ ఎఫ్ ఐ రంగస్వామి, టి ఎన్ ఎస్ ఎఫ్ సుభాన్, ఏ ఐ ఎస్ ఎఫ్ ప్రవీణ్, ఎమ్ ఎస్ ఎఫ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే దొంతి ఆశయం.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్.



ఖానాపురం జూన్ 27 (వుదయం ప్రతినిధి): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశయమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలో షైక్ నాజియా షరీఫ్, ఇమాంబీ హస్సేన్ మియాలకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దోమల రజిత, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె లాల్ సాహెబ్, నాయకులు ఎస్.కె చాంద్ పాషా, ఎస్.కె శుక్రుమియా, జాన్ షరీఫ్, పాషా, జీలని, కారోబర్ సురేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దాడికి ప్రోత్సహించిన, దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**–ప్రగతిశీల యువజన విద్యార్థి సంఘం**



అలంపూర్ జూన్ 27 (వుదయం ప్రతినిధి) ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు గురువారం ఫిర్యాదు చేస్తే, శుక్రవారం ఐజ మండల కేంద్రంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య, జిల్లా కార్యదర్శి హరీష్ మాపై దాడి జరిగిందని తెలిపారు. శ్రీ చైతన్య హై స్కూల్ బుక్స్ అమ్ముతుండగా ప్రగతి శీల యువజన విద్యార్థి సంఘం నాయకులు పట్టుకొని ఎమ్ ఈ ఓ కు చరవాని ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. అపుడు శ్రీ కృష్ణవేణి పాఠశాల యాజమాన్య ప్రోత్బలంతో అక్కడికి వచ్చిన డ్రైవర్లు యువజన సంఘాల నాయకులు మాపై ముక్కుముడిగా దాడి చేయడం జరిగిందని ఆరోపించారు. శ్రీ కృష్ణవేణి స్కూలు యజమాని మధుసూదన్ రెడ్డి ప్రోత్బలంతోనే దాడి జరిగిందని తెలిపారు. ప్రగతిశీల యువజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి దానయ్య, హరీష్, మాట్లాడుతూ అక్రమంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే, శ్రీ కృష్ణవేణి పాఠశాల యజమాని ప్రోత్బలంతో శుక్రవారం యువజన సంఘాం నాయకులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని తెలిపారు. ఈ దాడిని చేపించిన, దాడి ప్రోత్సహించిన శ్రీకృష్ణవేణి కరస్పాంటెడ్ మధుసూదన్ రెడ్డి, వారి డ్రైవర్స్ పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఐజ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సొంతింటి కల సహకారం.



పర్వతగిరి, జూన్ 27 ( వృదయం ప్రతినిధి ): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తో పేదవారి సొంతింటి కలను సాకారం చేసింది కాంగ్రెస్ పార్టీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. పర్వతగిరి మండలం, రోల్లకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు. లబ్ధిదారుల ఆహ్వానం మేరకు ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాడు. ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు దొరలను గడిలకు పంపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేసేందుకు 3500 చొప్పున మొదటి విడతగా లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు ఇచ్చి నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నారు. ఐదు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తా ఉన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు 3500 ఇండ్లు సరిపోవు మాకు ఇంకా ఎక్కువ కావాలని చెప్పి రెవెన్యూ మంత్రి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లతో పోయిన ప్రతిసారి మనవి చేసుకుంటా ఉన్నారు వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యేకి హామీ ఇస్తున్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా ఏ ఒక్క పథకాన్ని ఆపకుండా కొత్త పథకాలను ప్రారంభిస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తా ఉన్నది. టిఆర్ఎస్ అగ్ర నేతలు అవినీతి స్కాముల్లో ఇరుక్కుని రేపు మాకు జైలుకు వెళ్తామని తల పట్టుకొని కూర్చున్నారు.. కానీ గల్లీలో ఉండే టిఆర్ఎస్ నాయకులు గ్రామాలలో వెకిలి చేష్టలు చేస్తా ఉన్నారు. ఈ వెకిలిచేష్టలు చేసే నాయకులకు ఒకటే విషయం చెబుతున్నా మీ అగ్ర నాయకుడు వ్యవసాయక్షేత్రనికి పరిమితమయ్యాడు. మిరు మి ఇంటి పనులకు పరిమితమయ్యే రోజులు దగ్గరపడ్డాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో గ్రామ పార్టీ అధ్యక్షులు మంగ్యా నాయక్,మాజీ సర్పంచ్ జనగాం సమ్మయ్య గౌడ్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజి ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాపార లైసెన్స్ తప్పనిసరిగా పొందాలి లేనియెడల మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తప్పవు.

**–పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ.**



పరకాల జూన్ 27 (వుదయం ప్రతినిధి) : పరకాల పురపాలక సంఘం పరిధిలోని కిరాణా, వర్తక వస్త్ర, ఫర్టిలైజర్స్ పలు వ్యాపారస్తులతో పరకాల పురపాలక సంఘం సమావేశ మందిరంలో కమీషనర్ సుష్మా ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ సుష్మ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని ప్రతి వర్తక మరియు వ్యాపార సంస్థలకు సంబంధించి ఆయా షాపుల యజమానులు తప్పనిసరిగా వ్యాపార లైసెన్సులు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నిబంధనల ప్రకారం వివిధ వ్యాపారాలకు అనుగుణంగా ఆన్లైన్ ప్రక్రియ ద్వారా నిర్ణీత వ్యాపార సముదాయం కొలతలు గెజిట్ రేటు ప్రకారం ఫీజు ఆన్లైన్ చేస్తూ క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించి రసీదు పొందాల్సిందిగా తెలియజేసారు. వ్యాపారస్తులు గత సంవత్సరం బకాయిలు కూడా చెల్లించాల్సిందిగా సూచించారు. వ్యాపార లైసెన్స్ తప్పనిసరిగా పొందాలని లేనియెడల మున్సిపల్ చట్టం ప్రకారము చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు.

# ఆర్గనైజ్డ్ క్రైమ్స్ పై దృష్టి పెట్టండి.!

**–పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



హనుమకొండ, జూన్ 27(వుదయం జిల్లా ప్రతినిధి) : ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితి వదలొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ టాస్క్ ఫోర్స్ పోలీసులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ శుక్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని తొలి సారిగా సందర్శించారు. టాస్క్ ఫోర్స్ కార్యాలయమునకు చేరుకున్న సీపీకి టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ మొదటగా టాస్క్ ఫోర్స్ కార్యాలయం పరిసరాలను పరిశీలించిన అనంతరం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారు.. ఇప్పటికి వరకు ఎలాంటి నేరగాళ్ళ పట్టుకున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టావ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తుల సమాచారం కోసం బలమైన ఇన్ఫార్మర్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించాలని. టాస్క్ ఫోర్స్ లో క్వాలిటీ వర్క్ కావాలని, నేరానికి సంబందించి మూలలకు వెళ్ళి నేరస్తులను పట్టుకోవాలని,తప్పుడు చర్యలకు పాల్పడితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడుతామని నేరస్థులకు భయం కలిగిస్తూనే ప్రజలకు టాస్క్ ఫోర్స్ పోలీసులపై నమ్మకం, గౌరవాన్ని పెంపొందించాలని, అలాగే టాస్క్ ఫోర్స్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించి వనభోజనాల్లో పాల్గొన్న ముదిరాజులు.



పరకాల జూన్ 27 (వుదయం ప్రతినిధి) నడి కూడా మండలం రాయపర్తి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కుల పెద్ద మనుషుల ఆధ్వర్యంలో ముదిరాజ్ మత్స్యకారుల ఇలవేల్పు పెద్దమ్మతల్లి దేవతామూర్తులకు బోనాలను సమర్పిస్తూ డప్పు సప్పులతో ఊరేగింపుగా గ్రామంలోని ముదిరాజు కుటుంబ సభ్యులు మత్స్ కులస్తులంతా భక్తి పార్వశంతో పెద్ద సంఖ్యలో గ్రామ పోలిమేరలో గల పెద్దమ్మ తల్లి దేవాలయం చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి ముదిరాజుల ఇష్ట దైవంను ప్రార్థిస్తూ ముదిరాజు ముద్దు బిడ్డలను కంటికి రెప్పలా కాపాడాలని ఆయురారోగ్యాలతో ఆనందమైన జీవితాన్ని గడిపేలా చల్లగా చూడాలని మొక్కులు చెల్లించి వనభోజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే ని సన్మానించిన బానోత్ అనిల్ నాయక్



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 27 (వుదయం ప్రతినిధి)మండలపరిధిలోని జామ్లాతండా గ్రామ శాఖ కార్యదర్శి బానోత్ అనిల్ నాయక్ నివాసానికి విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గ్రామంలో ఉన్నటువంటి పలు సమస్యలపై ఎమ్మెల్యేతో ముఖాముఖిగా చర్చించారు. ఆయా సమస్యలను త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి తమ దంపతులతో ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ సహాయ కార్యదర్శి ఆంగోత్ రాంబాబు, గ్రామ నాయకులు తండా ప్రజలు మాజీ సర్పంచ్లు మాజీ వార్డ్ నెంబర్లు మండల నాయకులు సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితర పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాక్ ఫౌండేషన్ ద్వారా అనాధలకు వన్నాల ఆర్థిక సహాయం



హనుమకొండ, జూన్ 27(వుదయం జిల్లా ప్రతినిధి) : ఆర్థిక పరిస్థితుల ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నటువంటి కీర్తిశేషులు ఉప్పుల నవదీప్ స్రవంతి దంపతుల పిల్లల చదువులకి గత మూడు సంవత్సరాల క్రితం వాగ్దానం చేసిన విధంగా ఆ పిల్లలకు, ఈ సంవత్సరం చదువుల నిమిత్తం ఆర్థిక సహకారాన్ని నగదు 24,000 రూపాయలను శుక్రవారం రోజున పిల్లల పెద్దనాన్న ఉప్పుల బాలు కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకటరమణ చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, గిరిశెట్టి రోహిత్, జగన్, అపురూప రజినీష్ నేత, రతన్ నోముల, కుచన క్రాంతి, మండ్లోజు జగన్, పట్టణ స్వర్ణకారసంఘం ప్రధాన కార్యదర్శి కట్ట రాజేందర్, వంగల శ్రీనివాస్, బాలు, శ్రవణ్, ముత్తినేని లక్ష్మణ్, వంగల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్కేపి సింగరేణి సూపర్ బజార్ సేవలు నేటితో కనుమరుగు



రామకృష్ణాపూర్/జూన్ 27 (వుదయం ప్రతినిధి): మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సింగరేణి సూపర్ బజార్ కార్మికులకు నాలుగున్నర దశాబ్దాల కాలంగా అందించిన సేవలు నేటితో కనుమరుగైంది. ఉన్న సామానుతో ముల్లె మూట కట్టి సర్దుకు పోయారు సూపర్ బజార్ నిర్వాహకులు. రామకృష్ణాపూర్ లో ఉన్న బొగ్గు గనులు, ఉపరితల గని మూతపడటంతో కార్మికుల సంఖ్య తగ్గిన కారణంగానే సూపర్ బజార్ మూతపడినట్లు తెలుస్తోంది. ఉన్న కార్మికులు మంచిర్యాలలో ఉన్న మార్ట్ లను ఆశ్రయిస్తున్నారని, ఉన్న కొద్ది మందిలో కార్మికులు విధులకు హాజరు కాని కార్మికులే కిరాణా సామాను విక్రయిస్తే బిల్లులు పెండింగ్ లో ఉండటంతో ఉన్నటువంటి సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంటుందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల రెండు లక్షల రూపాయల నష్టంతో నిర్వహణ జరపలేమని, కార్మికులు అధిక సంఖ్యలో లేకపోవడంతో ఈ ప్రాంతంలోని సూపర్ బజార్ ను మందమర్రిలో విలీనం చేయడం జరుతుందని కార్మికులు సహకరించాలని సంబంధిత అధికారులు కోరారు.

# 30 ఎకరాల్లో 200 కోట్లతో అధునాతన సౌకర్యాలతో స్కూల్ నిర్మాణం.

**–యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం అధికార యంత్రాంగంతో స్థల పరిశీలన.**

**–నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**





ఖానాపురం జూన్ 27 (వుదయం ప్రతినిధి): 30 ఎకరాలు 200 కోట్ల రూపాయలతో అధునాతన సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం స్థలమును అధికారుల బృందంతో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్థలాన్ని పరిశీలించినట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని స్థలాన్ని అధికారుల బృందంతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంజూరు చేయడం అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడం నియోజకవర్గ ప్రజలకు విద్యార్థులకు బంగారు బాటలు వేసినట్లేనని తెలుపుతూ, రాష్ట్రంలో దేశంలో ప్రైవేట్ స్కూల్లను, కార్పొరేట్ స్కూల్లను తలదన్నే రీతిలో వసతులు ప్రభుత్వం నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో ఉంటాయని నియోజకవర్గ ప్రజలకు విద్యార్థులకు తెలుపుతూ, నియోజకవర్గ ప్రజల విద్యార్థుల తరఫున ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు ఎమ్మెల్యే తెలుపుతూ, విద్యారంగ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయని తెలుపుతూ, విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఊహించని రీతిలో చదివే అవకాశం త్వరలో పొందనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అశోక్ నగర్ గ్రామం తోపాటు మండల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దొంతికి నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఉమారాణి, తాసిల్దార్ నంగునూరి రమేష్, ఎస్ఐ సిహెచ్ రఘుపతి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, వివిధ శాఖల అధికారులు నాయకులు అచితం, మోహన్, జగన్, రాజేందర్, రాజు, సంజీవ, రమేష్, రవీందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే అసత్య ప్రచారాలు

**–అసత్య ప్రచారాలుచే పబ్బం గడుపుతున్న ప్రతిపక్ష నేతలు**



రామకృష్ణాపూర్/జూన్ 27 (వుదయం ప్రతినిధి): క్యాతనపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు అప్పుడు ఎమ్మెల్యే గా ఉన్న బాల్క సుమన్ అభివృద్ధి పనులను శిలాఫలకాలకే పరిమితం చేశారని హేళన చేశారు. ప్రస్తుతం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి టీయూడిఐఎఫ్ నిధులతో స్థానిక పోచమ్మ బస్తీలో చిల్డ్రన్ పార్క్, రోడ్లు, డ్రైనేజీ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తే పట్టణ బిఆర్ఎస్ నాయకులు తమ హయంలోనే పనులు పూర్తి అయ్యాయని చెప్పుకుంటున్న నాయకులకు సిగ్గు లేదా అని మండిపడ్డారు. రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభం అయినప్పటికీ మరి కొద్ది రోజుల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం జరుతుందని, అలాగే స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ పనులను త్వరలోనే మంత్రి ప్రారంభిస్తామని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై మంత్రి వివేక్ చిత్తశుద్ధితో ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, నాయకులు కనకరాజు, గోపు రాజం, ప్రేమ్ సాగర్, సురేష్, రాజయ్య, రవి, అనిల్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# 1995 నుంచి సాగు చేసుకుంటున్న పొడు భూమిని మాది మాకే చెందాలి.

**–ఆర్డీవో కు వినతిపత్రం.**

**–పోడు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులు.**



కోమటిపల్లితండా జూన్ 27 ( వృదయం ప్రతినిధి ): మండలంలోని ఉమ్మడి మంగళవారిపేట గ్రామపంచాయతీ పరిధిలోని వేపచెట్టుతండా, కోమటిపల్లితండా నాజీతండా శివారులోని 679, 683, 684 1/2 బీటు పరిధిలోని 1/1 సర్వే నెంబర్ లోని 140 ఎకరాల పోడు భూమి 1995 సంవత్సరం నుంచి 2000 సంవత్సరం వరకు సాగు చేసుకున్నామని తెలుపుతూ తదానంతరం అప్పటి అధికార పార్టీ నాయకులు మాపై దౌర్జన్యం చేసి మా భూమీమ్మదికి రాకుండా చేయడంతో ఇటి విషయంపై కోర్టును ఆశ్రయించగా కోర్టు 2009లో మా భూమి మాకే చందే విధంగా కోర్టు ఇవ్వక కోర్టు ఇచ్చిన ఆర్డర్ను సంబంధిత శాఖ అధికారులకు అందజేసిన అప్పటి అధికార పార్టీ నాయకుల ప్రోత్బలంతో అధికారులు కోర్టు ఆర్డర్ ను పట్టించుకోలేదని తెలుపుతూ ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి 1/1 సర్వే నెంబర్ లోని 140 ఎకరాల పోడు భూమిని మేము సాగు చేసుకున్న పొడు భూమిని మాకే చెందే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని నర్సంపేట ఆర్డిఓ ఉమారానికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పోడు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులు భూక్య లక్పతినాయక్, మంగ్య, సంధ్య, తేజు, లక్ష్మణ్, వస్త్రం, రంగా, నరసింహ, శంకర్ తదితర రైతులు అందజేశారు. ఇట్టి విషయమై ఆర్డీవో సానుకూలంగా స్పందించినట్టు గిరిజన రైతులు తెలిపారు.

# ప్రభుత్వ హైస్కూల్ సందర్శన.

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి జూన్ 27 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలో గల ప్రభుత్వ హైస్కూల్ ను శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాల శిథిలావస్థలో ఉందని రానున్న వర్షాకాలంలో తీవ్ర వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే గత కొద్దిరోజుల క్రితం కరీంనగర్ లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వివరించగా మంత్రి వెంటనే స్పందించి కలెక్టర్ కి తెలియజేస్తూ మెట్పల్లి పాఠశాలలో ఉన్న విద్యార్థులను వేరే ఏదైనా భవనంలోకి మార్చాలని కలెక్టర్ ని ఆదేశించారు ఈ స్కూల్ నూతన భవన నిర్మాణానికి కోటి రూపాయలు ఇవ్వాలని ఎమ్మెల్యే గురువారం భారత రాష్ట్ర సమితి పార్టీ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు కి విన్నవించగా వెంటనే ఎంపీ 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు శుక్రవారం ఎమ్మెల్యే పాఠశాలలను సందర్శించి వెంటనే ఆ యొక్క భవనాన్ని కూల్చి వేయాలని త్వరలో నూతన భవన నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నామని స్కూల్ యాజమాన్యానికి వివరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు ఆర్డీవో శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ మోహన్ అధికారులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు